'డబుల్' ఇళ్లకు లబ్ధిదారుల ఎంపిక



ఆత్మకూరు రైతువేదికలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



అర్వపల్లి : అడివెంలలో..



పెన్‌పహాడ్ : చీదెళ్లలో..

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ఏపూరులో నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ శనివారం పూర్తయింది. మండల కేంద్రం లోని రైతువేదికలో పోలీసు బందోబస్తు నడుమ అధికారులు లక్కీ డ్రా తీశారు. ఈ సందర్భంగా ఏపూరు గ్రామానికి చెందిన ప్రజలు స్థానికంగా ఎంపిక ప్రక్రియ చేపట్టకపోవడంతో కాసేపు ఆందోళన చేపట్టారు. 65 ఇళ్లలో 50 ఇళ్లకు మాత్రమే లబ్ధిదారులను ఎంపిక చేయడం ఏంటని పలువురు లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏడేళ్లుగా నిర్మిస్తున్న ఈ ఇళ్లు ఇప్పటికీ అసంపూర్తిగానే ఉన్నాయని, ఎన్నికల కోసమే హడావుడిగా పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ 65 ఇళ్లకు గాను 15 ఇళ్లలో కొంతమేర నిర్మాణాలు జరగలేదని, కలెక్టర్ ఆదేశాల మేరకే 50 ఇళ్లకు లక్కీడ్రా తీస్తున్నట్లు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్, ఎంపీటీసీ దామిడి మంజులశ్రీనివాస్, ఆర్‌ఐ అంజయ్య పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

అర్వపల్లి : డబుల్ బెడ్‌రూం ఇళ్లకు లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించినట్లు ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ చెప్పారు. మండల పరిధిలోని అడివెంల గ్రామంలో నిర్మించిన 25 డబుల్ బెడ్ రూం ఇళ్లకు శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించారు. లక్కీ డ్రా పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీఓ సందీప్‌కుమార్, నాయబ్ తహసీల్దార్ కంఠమయ్య, గిర్దావర్ కర్ణాకర్, సర్పంచ్ పెరుమాళ్ల పద్మవెంకటయ్య, నోముల లింగయ్య, చిర్రబోయిన వెంకన్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చీదెళ్ల గ్రామంలో 100మంది ఎంపిక..

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులు లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి మాట్లాడారు. గ్రామంలో 125 గృహాలను నిర్మించగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు లాటరీ పద్ధతిలో 100 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. మిగిలిన 25 గృహాలకు మరమ్మతుల నిమిత్తం ఎంపిక చేపట్టలేదని అన్నారు. పోలీసుల పహారాలో లాటరీ పద్ధతిని నిర్వహించారు. లబ్ధిదారులను ఎంపిక చేస్తున్న క్రమంలో తనకు ఇళ్లు రాదేమోనని ఓ మహిళ స్పృహ తప్పి పడిపోయింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, బిజిగ గోపి, గుర్రం అమృతారెడ్డి, కీర్తి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలు, యాచకురాలికి..

అర్వపల్లి : ఇద్దరు అనాథ పిల్లలు, ఓ యాచకురాలికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయిస్తూ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ మానవత్వం చాటుకున్నారు. జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామానికి చెందిన ఉడుగు హర్షవర్ధన్(7),ఉడుగు తన్వీష్‌కుమార్(5) ఇద్దరు చిన్న వయస్సులోనే తల్లిదండ్రులు లేక అనాథలుగా మారడంతో వృద్ధురాలైన తమ నానమ్మ ఉడుగు యల్లమ్మకు చెందిన శిథిలమైన పెంకుటింట్లో ఉంటున్నారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన గౌరారపు యాదమ్మ అనే యాచకురాలు తన కుటుంబ సభ్యులతో గ్రామంలోని కమ్యునిటీ హాల్‌లో తలదాచుకుంటున్నారు. వీరి పరిస్థితిని ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి గ్రామంలో కొత్తగా నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లలో రెండింటిని అనాథ పిల్లలకు, యాచకురాలి కుటుంబాలకు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. దీంతో వెంటనే అనాథ పిల్లలకు ఒక డబుల్‌బెడ్ రూం ఇల్లు, యాచకురాలు యాదమ్మకు మరో ఇంటిని కేటాయిస్తూ పట్టా సర్టిఫికెట్లను శనివారం వారికి గ్రామంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, నోముల లింగయ్య, చిర్రబోయిన వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే గ్రామాల్లో అభివృద్ధి



అనాజిపురంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి

పెన్‌పహాడ్ : గ్రామాల్లో మునుపెన్నడూ లేని అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్‌ఎస్ హయాంలోనే జరుగుతోందని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. దోసపహాడ్ గ్రామంలోని జంగాల కాలనీలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం రాత్రి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ కాలనీ వాసులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి తమ కాలనీలో ఇళ్ల నిర్మాణానికి సహకరించడంపై వారంతా హర్షం వ్యక్తం చేశారు. తమ కాలనీకి జీజేఆర్ కాలనీ అని నామకరణం చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అందరం బీఆర్‌ఎస్‌కే ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం మంత్రి అదే గ్రామంలో షాదీఖాన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, సర్పంచ్ దొంగరి సుధాకర్, ఎంపీటీసీ గద్దల నాగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, జగన్ యాదవ్, రాము, యాదగిరి, గద్దల వెంకన్న, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో పెరుగుతున్న చేరికలు..

మండల పరిధిలోని అనాజిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు శుక్రవారం మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



దోసపహాడ్‌లో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

నూతనకల్ : ఈ నెల 23న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాల్వాయి సూరయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో యుద్ధభేరి కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించాలని ఏళ్ల తరబడి పోరాటం చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పంతం వీరయ్య, బత్తుల వీరయ్య, వెంకటనర్సయ్య, వీరన్న, రవి పాల్గొన్నారు.

క్లుప్తంగా

మంత్రి సహకారంతో కల సాకారం

భానుపురి : 15 ఏళ్లుగా తమ సంఘం నూతన భవనం కోసం ప్రయత్నాలు చేస్తుండగా మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో కల సాకారమైందని సూర్యాపేట మొబైల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పాషా అన్నారు. శనివారం సంఘం భవనానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మొబైల్ షాప్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సూరి, కోశాధికారి జయ ప్రసాద్, ఉపాధ్యక్షుడు బత్తుల శశిధర్, గౌరవ సలహాదారు బండి శ్రీనివాస్, జాల గిరి నాయుడు, చల్లా శశిధర్, ఉప్పల శ్రావణ్, నాగుల్ మీరా, ముకుందం, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

దయాగుణం చూపించి.. రోడ్డు దాటించి



వృద్ధురాలిని రోడ్డు దాటిస్తున్న హోంగార్డు

సూర్యాపేట క్రైం : పోలీసులు ఎంతో కఠినత్వంతో ఉంటారని చాలా మంది భయపడుతుంటారు. కానీ అందుకు భిన్నంగా పోలీసులకు కూడా దయాగుణం, మమకారం ఉంటుందని నిరూపించారు ఓ హోంగార్డు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హోంగార్డు నాగరాజు ఒక వృద్ధురాలిని రోడ్డును దాటించి మానవత్వం చాటుకున్నారు. కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ కింద కుడుకుడ వైపు వృద్ధురాలు రోడ్డు దాటేందుకు ప్రయత్నం చేస్తుంది. కానీ ట్రాఫిక్ విపరీతంగా ఉండటంతో చాలాసేపు ఆమె చేస్తున్న ప్రయత్నం విఫలమైంది. గమనించిన ట్రాఫిక్ హోంగార్డు నాగరాజు ఆ వృద్ధురాలి చేయి పట్టుకొని రోడ్డును దాటించారు.

నేడు పాపన్న విగ్రహావిష్కరణ

నాగారం : మండల పరిధిలోని ఈటూరులో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదివారం ఆవిష్కరించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గౌడ సంఘం నాయకులు, బీఆర్‌ఎస్ నాయకులు, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

అభివృద్ధి చేయడమే లక్ష్యం

సూర్యాపేట రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో పల్లెలు, పట్టణాలను అభివృద్ధి చేయడమే బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ లక్ష్యమని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని 13వార్డు గాంధీనగర్‌ను సందర్శించి వార్డు ప్రజల సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితోనే సూర్యాపేట పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, 13వ వార్డు బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎస్‌కే రఫీ, బీఆర్‌ఎస్ నాయకులు బాలెంల ఉప్పలయ్య, గ్యార కనకయ్య, జానీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గ్రంథాలయ చైర్మన్



హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గ్రంథాలయం చైర్మన్ ఎం.సురేందర్

తిరుమలగిరి : తిరుమలగిరి గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా ఎన్నికైన మోడెపు సురేందర్ శనివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను కలిసి సన్మానించారు. చైర్మన్‌గా తనను ఎన్నిక చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు తిరుమని యాదగిరి, వీరన్న, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

వైన్‌షాప్‌ను ఏర్పాటు చేయవద్దని వినతి



వినతిపత్రం అందజేస్తున్న పాఠశాల బృందం

తుంగతుర్తి : మండల కేంద్రంలో ఇటీవల కొత్తగా మంజూరైన వైన్‌షాపును పాఠశాల సమీపంలో ఏర్పాటు చేయవద్దని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల యాజమాన్యం శనివారం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. పాఠశాల సమీపంలో వైన్‌షాపును ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడుతాయని తెలిపారు. ఈ విషయంపై జిల్లా అధికారులకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య సభ్యులు మల్లయ్య, గోపాల్, సురేష్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



తిరుమలగిరి : వెలిశాలలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు

తిరుమలగిరి : వెలిశాల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడారు. నీటి వసతి సంవత్సరం పొడవున ఉండే రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తే మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులకు ప్రభుత్వం మొక్కలకు సబ్సిడీ అందజేస్తుందని అన్నారు. ఒకసారి పంట వేస్తే 30 ఏళ్లు దిగుబడి వస్తుందని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల వీరయ్య, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ మర్రి సోమిరెడ్డి, ఏఈఓ శ్రీనివాస్, రమేష్, యాదగిరి, విజయ్, గోపాల్‌రెడ్డి, యాకన్న, యాదయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి : రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన శాఖ ప్రాంతీయ అధికారి ప్రవంతి అన్నారు. శనివారం కేశవాపురంలో ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ లక్ష్మీప్రసన్న, రైతులు లింగయ్య, కృష్ణారెడ్డి, మల్లయ్య, నాగు, రాములు, నాగయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

నాగారం : రైతులు ఆయిల్‌పామ్ పంటలు సాగు చేసి, అధిక ఆదాయం పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాజ్ అన్నారు. పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌పామ్ కంపెనీ ఆధ్వర్యంలో శనివారం పసునూరులో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించే రాయితీలను ఉపయోగించుకొని ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్‌పామ్ పంటను నేరుగా కంపెనీ కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్‌పామ్ కంపెనీ ఫీల్డ్ సూపర్‌వైజర్ రంగు ముత్యంరాజు, కుంభం లింగయ్య, కమటం శ్రీను, బిక్కి రాములు, జలగం సుగుణమ్మ, పాదిల వెంకన్న, రైతులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : కేశవాపురంలో అవగాహన కల్పిస్తున్న ఉద్యానవన శాఖ అధికారి ప్రవంతి



నాగారం : పసునూర్‌లో..

మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ



తిరుమలగిరి : గుండెపురిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ స్నేహలత



అర్వపల్లి : కుంచమర్తిలో చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్య



నాగారం : డి.కొత్తపల్లిలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న వైస్‌ఎంపీపీ మణిమాల

తిరుమలగిరి : గుండెపురి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత శనివారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రేణుకవెంకన్న, ఎంపీటీసీ జమ్మిలాల్, ఉప సర్పంచ్ జాని, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు భిక్షం, మహేష్, పంచాయతీ కార్యదర్శి మంగ పాల్గొన్నారు.

అర్వపల్లి : ఆడబిడ్డల ఆనందం కోసమే ప్రభుత్వం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందని ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కుంచమర్తి, జాజిరెడ్డిగూడెం, అడివెంల తదితర గ్రామాల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఏఓ రామారావునాయక్, ఎంపీఓ సందీప్‌కుమార్, సర్పంచ్‌లు ఉగ్గం ఉపేంద్రలింగరాజు, పి.పద్మ, కె.ఉషారాణి, నాయకులు పున్న హరిప్రసాద్, పిట్టల జానయ్య, చిర్రబోయిన వెంకన్న, బోయపల్లి రవి, ఉపసర్పంచ్ సయ్యద్, ఎస్‌కె.జానిపాషా, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తోందని వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు. శనివారం మండల పరిధిలోని డి.కొత్తపల్లిలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ పేరుమళ్ల రవి, కార్యదర్శి కొమ్ము అరుణ్, వార్డు సభ్యులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : సూర్యతండాలో చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ యాకునాయక్



మద్దిరాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో..

తుంగతుర్తి : బతుకమ్మ పండుగను ఆడపడుచులు ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే సీఎం కేసీఆర్ చీరలను అందజేస్తున్నారని సర్పంచ్ యాకు నాయక్ అన్నారు. శనివారం సూర్యతండాలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చైతన్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో శనివారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పథకాల్లో అవినీతిపై విచారణ చేపట్టాలి

నాగారం : దళిత, బీసీబంధు, గృహలక్ష్మి పథకాల్లో జరిగిన అవినీతిపై వెంటనే విచారణ చేపట్టాలని మాజీ జెడ్పీటీసీ, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. దళిత, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాల్లో బీఆర్‌ఎస్ నాయకులు కమీషన్ల పేరుతో దోపిడీ చేశారని అన్నారు. బీఆర్‌ఎస్‌కు చెందిన అనర్హులకు మాత్రమే పథకాలను మంజూరు చేశారని అన్నారు. పథకాల్లో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఆమెతో బీజేపీ నాయకులు ఉన్నారు.

9న పశువైద్య డైరెక్టర్ కార్యాలయం ముట్టడి



మాట్లాడుతున్న కడెం లింగయ్య

తిరుమలగిరి : గొల్ల, కురుమలకు రెండవ విడత నగదు బదిలీ తక్షణమే అమలు చేయాలని ఈ నెల 9వ తేదీన నిర్వహించే పశు వైద్య శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య కోరారు. శనివారం ఆయన తిరుమలగిరిలో మాట్లాడారు. డీడీలు తీసి ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు 2వ విడత గొర్రెలను పంపిణీ చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, భిక్షం, కొండయ్య, బయ్యాలు, అయిలయ్య, లింగయ్య, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల నిర్వహణకు రూ.50వేలు అందజేత

తుంగతుర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే గురుకుల పాఠశాలల జోనల్ స్పోర్ట్స్ మీట్ క్రీడోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ తన వంతుగా రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములుగౌడ్‌లు ఎమ్మెల్యే పంపించిన నగదును శనివారం తుంగతుర్తిలో పాఠశాల ప్రిన్సిపల్ శ్యామలతకు అందజేశారు.

విద్యుత్ బకాయిలకు..

తిరుమలగిరి : తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యుత్ బిల్లు బకాయి కోసం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ పంపించిన రూ.50 వేల ఆర్థికసాయాన్ని స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఆ పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంఈఓ శాంతయ్య, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, నరోత్తమ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్న, షకీల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో ఆర్థికసాయం చేస్తున్న నాయకులు



తిరుమలగిరి : జెడ్పీహెచ్‌ఎస్‌లో..

ఆశా కార్యకర్తల రాస్తారోకో

అర్వపల్లి : తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాన్ని అమలు చేయాలని కోరుతూ శనివారం ఆశా కార్యకర్తలు అర్వపల్లిలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఫిక్స్‌డ్ వేతనం రూ.21వేలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పగిడిమర్రి పద్మ, ఎస్.జ్ఞానసుందరి, ఎం.స్వరూప, ఎ.శాంతి, బి.స్వరూప, యల్లమ్మ, పుష్పలత, శైలజ, నాగమ్మ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డీటీఎఫ్ నాయకులు

సూర్యాపేటటౌన్ : ఈ నెల 15, 16, 17వ తేదీల్లో మహబూబ్‌నగర్ పట్టణంలో జరగనున్న డీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, బి.వి.రావు, వెంకటేశ్వర్లు, యోగానంద్, వెంకన్న, సింహాద్రి, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, యాదగిరి, వీరయ్య, నాగయ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : మహబూబ్‌నగర్‌లో ఈ నెల 15, 16, 17తేదీల్లో నిర్వహించే డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగాన్ని కాపాడటం కోసం డీటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. విద్యా, ఉద్యోగ రంగాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు సిద్ధిక్ పాషా, బి.క్రాంతి, అబ్రహం, సుధాకర్, రాంసింగ్, చంద్రశేఖర్‌రెడ్డి, భిక్షం, సాహెబ్‌అలీ, యాదగిరి పాల్గొన్నారు.

లింగయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి



మాట్లాడుతున్న మండారి డేవిడ్‌కుమార్

నాగారం : డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు వేముల పెద్ద లింగయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ అన్నారు. శనివారం డి.కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన పెద్ద లింగయ్య సంతాప సభలో పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపేట కాశయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలేబోయిన కిరణ్‌కుమార్, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యుడు సంజీవ్, నాయకులు సుధాకర్ రెడ్డి, కడారి సైదులు, దందోలు ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు శనివారం చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.3వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ ఇప్పటివరకు నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మని, ధనలక్ష్మి, శ్రావణి, సరస్వతి, సాయమ్మ, రంగమ్మ, మహబూబా, రంగమ్మ, సీతమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం పొందిన యువకులకు సన్మానం

అర్వపల్లి : కోడూరులో ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన ముగ్గురు యువకులు ముదిగొండ కవిరాజ్, గుండెపురి లోకేష్, పేర్ల శ్రీకాంత్‌లను శనివారం గ్రామంలోని యూపీఎస్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సన్మాన దాత చెంచల సోమనాథం, ఎంఈఓ బాలునాయక్, సర్పంచ్ గుయ్యని బాబు, హెచ్‌ఎం రాచకొండ ప్రభాకర్, ఉపాధ్యాయులు ఎం.సాయికుమార్, రాము, గ్రామస్తులు పేర్ల వెంకన్న, గుండెపురి లక్ష్మయ్య, గడ్డం సైదులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ



పరామర్శిస్తున్న నాయకులు

అర్వపల్లి : అర్వపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల రాంబాబు అనారోగ్యానికి గురికావడంతో శనివారం టీపీసీసీ రాష్ట్ర నాయకుడు ఇటికాల చిరంజీవి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అర్వపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బింగి శ్రీకాంత్, చిక్కుల శేఖర్, చిప్పలపల్లి మహేష్, కొమారి జనార్దన్, కొమారి మహేష్, కుంభం సతీష్, సాయిని మనోహర్, ఎం.సంపత్, నాగరాజు, జి.కిరణ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుడికి నివాళి

మద్దిరాల: జి.కొత్తపల్లికి చెందిన బొబ్బిలి సోమయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. దీంతో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్ అతడి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగవెల్లి వెంకటనర్సింహారావు ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కన్న వీరన్నగౌడ్, మురారి జనార్దన్, పులిగిల వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.